ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు



వినాయకనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 19(ఆంధ్రజ్యోతి): బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సోమవారం వినాయకనగర్, పంచవటి అపార్టుమెట్ ప్రాంతాల్లో పర్యటించారు. డ్రైనేజీ సమస్య, కలుషిత నీరు, మురికి నీటి నాలా నుంచి ఉప్పొంగే వరద నీరు తదితర సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలంలో వరద నీటి ముప్పు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆషా, అసిస్టెంట్ కవిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, స్థానిక నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, ట్రస్ట్ ప్రతినిధులు

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఉన్న నిరుపేద మహిళలకు హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు అలేఖ్యకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, వారిలో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధ మహిళలను ఎంపిక చేసి సరుకులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో షౌకత్ అలీమున్నా, వెంకటేశ్వరరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తీసుకెళ్లరా?



కేపీహెచ్‌బీకాలనీ, మే 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 2, 3 మధ్యలో ఉన్న గల్లీలోని నాలా వద్ద నిత్యం చెత్త పడేస్తుండటం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు తరలించాల్సిన సిబ్బంది రోజుల తరబడి పట్టించుకోవడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా కట్టడి చేయడంలో పారిశుధ్య విభాగం అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



కోనేరులో స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న పూజారులు

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): భూ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం భవ్యాస్ తులసీవనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. చివరిరోజు సోమవారం బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి ఆగమ పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, తోమాల సేవ, చూర్ణోత్సవం, వసంతోత్సవం, స్నపన తిరుమంజనం, చక్రస్నానం, సాయంత్రం అశ్వావాహనం, ధ్వజారోహణ, పూర్ణాహుతి కార్యక్రమాలతో వేడుకలు ముగిశాయి.

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి



సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం సీపీఎం కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శంషిగూడ ఇంద్రహిల్స్‌లో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి శంకర్, మండల నాయకులు శివప్రసాద్, కృష్ణనాయక్ హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య చిన్ననాటి నుంచే కులాలు, మతాలకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో చందర్‌నాయక్, ప్రకాష్‌రాజు, రామకృష్ణ, శ్రీనునాయక్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు



కార్పొరేటర్ సబీహ బేగంతో తులసీ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు

అల్లాపూర్, మే 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ సంక్షేమ సంఘానికి జూన్ 1న ఎన్నికలు జరుగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో నిలబడనున్న ఇరువురు అభ్యర్థులు, గూడూరు సూర్యచంద్రం, చెన్న బంగారె నేతలు కార్పొరేటర్ సబీహ బేగంను మర్యాదపూర్వకంగా తమ మద్దతుదార్లతో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఇరువురికీ ప్రజల సేవకు ముందుకు వచ్చినందుకు ఆమె అభినందనలు తెలియజేశారు. ఎవరు నెగ్గినా నిత్యం ప్రజల్లో మెలగాలని, వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తులసి నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు సామ కొండల్ రెడ్డి, సాంబయ్య, బంగారు, సురేష్, పద్మారావు పాల్గొన్నారు.



శ్మశానవాటిక పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాలతో స్థానిక నాయకులు



పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ నర్సింహ యాదవ్, అధికారులు

ఎమ్మెల్యే కృషితోనే అభివృద్ధి పనులు

కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

ఫతేనగర్, మే 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోక్యంతోనే నియోజకవర్గంలోని శ్మశానవాటికల అభివృద్ధి నిధులు మంజూరై పనులు మొదలయ్యాయని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. శివాలయం నగర్ సమీపంలో ఉన్న కురుమ కులస్థుల శ్మశానవాటిక అభివృద్ధి పనులను కార్పొరేటర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం ఎమ్మెల్యే కృష్ణారావు నియోజకవర్గంలో ఉన్న అన్ని కులాల శ్మశానవాటికలను సందర్శించి వాటి అభివృద్ధికి నిధులు కావాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కంచి మహేందర్, కంచి చిట్టి బాబు, కంచి శివ, శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ ఏఈ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లిలో..

ఓల్డుబోయినపల్లి, మే 19(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. రూ.45లక్షలతో హిందూ శ్మశానవాటికలో చేపట్టబోయే అభివృద్ధి పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంజూరైన నిధులతో శ్మశానవాటిక ప్రహరీ, గోడలకు రంగులు, ఎంట్రన్స్ గేట్ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తనను ప్రజలు ఆదరించడం పట్ల ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ ఆశ, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గణేష్ చారి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 38, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 85, క్యారెట్ 28, గోబి పువ్వు 23, దొండకాయ 19, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కాంగ్రెస్ నేత సతీష్‌రెడ్డిపై చీటింగ్ కేసు



హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): సోదరి భూమి అమ్ముతామంటూ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డిపై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ జెక్‌కాలనీకి చెందిన రౌతు మురళీమోహన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. వ్యాపార నిమిత్తం 2022లో మల్లికార్జున్ అనే ఏజెంట్ ద్వారా సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామంలోని సర్వే నంబర్ 359, 364లో 11 ఎకరాల 22గుంటల భూమి అమ్మకానికి ఉందని తెలిసింది. ఆ భూమికి సంబంధించిన విషయాలను శేరి సతీష్‌రెడ్డి చూస్తున్నాడని ఏజెంట్ మల్లికార్జున్ ద్వారా తెలుసుకుని అతనితో కలిసి వెళ్లి సతీష్‌రెడ్డిని కలిశాడు. ఆ భూమి తన పెద్ద అక్క జయశ్రీ, బావ బ్రహ్మానందరెడ్డి వాళ్లదని చెప్పిన సతీష్‌రెడ్డి రెండు ఎకరాలను రూ.3.40 కోట్లకు కొనుగోలు చేస్తే మిగిలిన 9 ఎకరాల 22 గుంటలు డెవలప్‌మెంట్‌కు ఇచ్చేట్లుగా ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో మురళీమోహన్ పలు దఫాలుగా సతీష్‌రెడ్డికి రూ.2.7 కోట్లు చెల్లించాడు. వీటితో పాటు జయశ్రీ పేరుమీద రూ.కోటికి చెక్కు ఇచ్చాడు.

చెక్ బౌన్స్ అయిందంటూ..

కొన్ని రోజుల తర్వాత రూ.కోటి డబ్బులు ఇచ్చి చెక్ తిరిగి ఇవ్వాల్సిందిగా మురళీమోహన్ కోరగా.. ఆ చెక్ బౌన్స్ అయిందని కేసు పెట్టిన సతీష్‌రెడ్డి మురళీమోహన్ దగ్గర రూ.కోటి వసూలు చేశాడు. అదే సంవత్సరం అక్టోబర్ 29న రూ.కోటి రూపాయలు తీసుకుని మురళీమోహన్‌కు మధ్యవర్తుల సమక్షంలో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేశాడు. ఆ తర్వాత వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో జయశ్రీని సంప్రదించగా మరో రూ.కోటి ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. దీంతో వారు అడిగిన డబ్బు చెల్లించి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అయితే తనను సతీష్‌రెడ్డి, జయశ్రీ, బ్రహ్మానందరెడ్డి మోసం చేశారని శనివారం కేపీహెచ్‌బీ పోలీసులకు మురళీమోహన్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో కేసులో..

తనను అసభ్య పదజాలంతో దూషించాడని కాంగ్రెస్ యువనాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌రెడ్డిపై కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేపీహెచ్‌బీ ఎస్‌ఐ శ్రీనివాస్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. సతీష్‌రెడ్డి, అతని అనుచరుడు బచ్చుపల్లి తనను అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ యువ నాయకుడు శివచౌదరి ఈ నెల 3న కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కోర్టు అనుమతి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డాక్టర్ ప్రతాప్‌రెడ్డికి నివాళులు



ప్రతాప్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని పీపుల్స్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మృతిపై ఎమ్మెల్యే మాధవరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం ఆయన డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతాప్‌రెడ్డి పీపుల్స్ ఆస్పత్రి నెలకొలిపి ఎంతో మంది నిరుపేదలకు, కూకట్‌పల్లి వాసులకు ఎనలేని సేవలందించారన్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ సిటీ అధ్యక్షుడిగా వారితో గతంలో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు. మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు తదితరులు ప్రతాప్‌రెడ్డికి నివాళులు అర్పించారు.

జీహెచ్‌ఎంసీలో ప్రజావాణికి 17 ఫిర్యాదులు



ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 17 ఫిర్యాదులు అందినట్లు జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. టౌన్‌ప్లానింగ్ తొమ్మిది, ఇంజనీరింగ్ ఎనిమిది ఫిర్యాదులు అందగా వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

వివాదాస్పద భూమిలో నిర్మాణాలను కూల్చండి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భూమి యజమానులమని చెబుతున్న వ్యక్తులు

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలను వెంటనే కూల్చివేయాలని భూ యజమానులమని చెబుతున్న కొందరు డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి గ్రామ సర్వే నంబర్లు 51, 52, 53లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమి విషయంలో చాలాకాలంగా కోర్టులో వివాదం నడుస్తుంది. ఇటీవల ఆ భూమిపై యదాతథ స్థితిని కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా పలువురు కాలనీవాసులు నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంపై యజమానులు కోర్టును ఆశ్రయించగా నిర్మించిన భవనాలను కూల్చివేసి కోర్టుకు రిపోర్టు ఇవ్వాలని తీర్పు వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం అధికారులు ఆ భూమిలో వెలసిన భవనాలను కూల్చివేసి కోర్టుకు రిపోర్టు చేయాలి. కానీ అధికారులు కాలయాపన చేస్తున్నారని యజమానులు ఆరోపించారు. సోమవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. తమ ఉత్తర్వులు ఉండగా ఆ భూముల్లో నిర్మాణాలు ఎలా వచ్చాయని జీహెచ్‌ఎంసీ అధికారులపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని వారు వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వివాదాస్పద భూమిలో వెలసిన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నాం



గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో తమ దృష్టికి తెచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నామని, వారం రోజుల్లో సమస్యను పరిష్కరించి ఫిర్యాదుదారుడికి విషయం తెలియజేస్తున్నామని ఉపకమిషనర్ ప్రశాంతి తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు వచ్చాయని, అందులో నాలుగు అక్రమ నిర్మాణాలపై రాగా, ఒకటి పారిశుధ్య సమస్యపై అందిందన్నారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే ఉక్కుపాదం మోపుతున్నామని, నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి సరైన స్పందన లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం, పారిశుధ్యం, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు, విద్యా సంస్థల నిర్వాహకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్ కార్యాలయంలో సురక్షా కవచ్ పేరుతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో టీజీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీ, ఎస్‌సీఎస్‌సీ జనరల్ సెక్రెటరీ రమేష్ కాజా, జాయింట్ సెక్రెటరీ వినీత్ దాట్ల, సీఈఓ నవేద్ ఖాన్‌లు పాల్గొన్నారు. ఈ సదర్భంగా విద్యా సంస్థల్లో విద్యార్థులకు శారీరక, సైబర్, సైకలాజికల్, రోడ్డు భద్రతలపై ఉన్నతాధికారులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో డ్రగ్స్ కల్చర్ పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని అరికట్టేలా అధికారులు విద్యా సంస్థల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



పూజారుల ఆశీర్వాదం తీసుకుంటున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ మూడో రోడ్డులోని లక్ష్మీ గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి, ఎంఎస్ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్ కుమార్, నిలీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


యువత రాజకీయాల్లోకి రావాలి

- కాంగ్రెస్ పార్టీ నేత జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి వచ్చి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయాలన్నారు. యువతను ప్రోత్సహించేందుకు నియోజకవర్గంలో పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో శేరిలింగంపల్లి పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

మురుగును పట్టించుకోరూ..?

- అధికారులకు మొరపెట్టుకుంటున్న కాలనీ వాసులు



గాయత్రి నగర్ - తులసి నగర్ మధ్య పొంగుతున్న మురుగు

అల్లాపూర్, మే 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్, గాయత్రి నగర్ మధ్యనున్న వీధిలో మురుగు ఏరులై పారుతూ దుర్వాసనతో పాటు రోడ్డుపైన ఇళ్ల ముందునుంచి మురుగు నీటి ప్రవాహం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందంటూ స్థానికులు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా షరా మామూలేనని, గాయత్రి నగర్‌లోని గాంధీ విగ్రహం కూడలిలో కూడా మురుగు ఇదే విధంగా పారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సత్వరమే ఈ రెండు సమస్యలకు చెక్ పెట్టాలంటూ వారు కోరుతున్నారు.

రాత్రిళ్లు అంధకారం.. పగలు వెలుగులు



అల్లాపూర్, మే 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో పలు వీధుల్లో స్ట్రీట్ లైట్లు వెలగటంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఓ పక్క రాత్రిళ్ల వీధి దీపాలు వెలగని పరిస్థితి ఉంటే, ఇందుకు భిన్నంగా మరో చోట పగలు కూడా విద్యుత్‌దీపాలు వెలుగుతూ ఉండడం సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అన్నారు. అధికారులు తగు చర్యలు తీసుకుని సరైన సమయాల్లోనే వీధి దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మృతుడు రామ్మోహన్‌రావు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలోని ఫ్లెజంట్ వాలీ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న పొన్నూరి వెంకట రామ్మోహన్‌రావు (55) వ్యాపారం చేస్తుంటాడు. రోజూ మాదిరిగానే ఉదయం 9 గంటలకు వాచ్‌మన్ జయసూర్య డోరుకొట్టిన సమయంలో లోపలి నుంచి దుర్వాసన రావడంతో అపార్టుమెంట్ వాసులకు తెలియజేశారు. వారు లోపలికి వెళ్లి చూడగా రామ్మోహన్‌రావు కింద పడిపోయి ఉన్నాడు. అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెంది ఉన్నాడు. ఈ మేరకు మృతుడి బావమరిది రమేష్ పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నాం

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో తమ దృష్టికి తచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నామని, వారం రోజుల్లో సమస్యను పరిష్కరించి ఫిర్యాదు దారుడికి విషయం తెలియజేస్తున్నామని ఉపకమిషనర్ ప్రశాంతి తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు వచ్చాయని, అందులో నాలుగు అక్రమ నిర్మాణాలపై రాగా, ఒకటి పారిశుధ్య సమస్యపై అందింద న్నారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే ఉక్కుపాదం మోపుతున్నామని, నిర్మాణదా రులకు నోటీసులు ఇచ్చి సరైన స్పందన లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం, పారిశుధ్యం, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో నిర్మాణాలను కూల్చండి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భూమి యజమానులమని చెబుతున్న వ్యక్తులు

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలను వెంటనే కూల్చివేయాలని భూ యజమానుల మని చెబుతున్న కొందరు డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి గ్రామ సర్వే నంబర్లు 51, 52, 53లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమి విష యంలో చాలాకాలంగా కోర్టులో వివాదం నడుస్తుంది. ఇటీవల ఆ భూమిపై యదాతథ స్థితిని కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వు లను ఖాతరు చేయకుండా పలువురు కాలనీవాసులు నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంపై యజమానులు కోర్టును ఆశ్రయించగా నిర్మించిన భవనాలను కూల్చివేసి కోర్టుకు రిపోర్టు ఇవ్వాలని తీర్పు వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం అధికారులు ఆ భూమిలో వెలసిన భవనాలను కూల్చివేసి కోర్టుకు రిపోర్టు చేయాలి. కానీ అధికారులు కాలయాప చేస్తున్నారని యజమానులు ఆరోపించారు. సోమవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. తమ ఉత్త ర్వులు ఉండగా ఆ భూముల్లో నిర్మాణాలు ఎలా వచ్చాని జీహెచ్ఎంసీ అధికారు లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని వారు వివరించారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి వివాదాస్పద భూమిలో వెలసిన నిర్మాణాలను వెంటనే కూల్చివే యాలని వారు విజ్ఞప్తి చేశారు.


సరుకులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, ట్రస్ట్ ప్రతినిధులు

నిత్యావసర వస్తువుల పంపిణీ

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఉన్న నిరు పేద మహిళలకు హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు అలేఖ్యకు కృతజ్ఞతలు తెలి పారు. డివిజన్‌లో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, వారిలో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధ మహిళలను ఎంపిక చేసి సరుకులు అందిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో షౌకత్ అలీమున్నా, వెంకటేశ్వరరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

- కాంగ్రెస్ పార్టీ నేత జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజ కీయాల్లోకి వచ్చి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయాలన్నారు. యువ తను ప్రోత్సహించేందుకు నియోజకవర్గంలో పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో శేరిలింగంపల్లి పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

- బీఆర్ఎస్ నేత రవియాదవ్

గచ్చిబౌలి, మే 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అర్హులం దరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరా బాద్ ఉపాధ్యక్షుడు రవియాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 16 నెలలు గడుస్తున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమ ర్శించారు. నిత్యం అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న సీఎం ఏమీ చేయలేని నిస్సాయ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఉద్యోగులకు డీఏలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని సీఎం చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ నేత సతీష్‌రెడ్డిపై చీటింగ్ కేసు

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిపై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, బాధితుడు తెలి పిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ జెక్‌కాలనీకి చెందిన రౌతు మురళీమోహన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. 2022లో మల్లికార్జున్ అనే ఏజెంట్ ద్వారా సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామంలోని సర్వే నంబర్ 359, 364లో 11 ఎకరాల 22గుంటల భూమి అమ్మకానికి ఉందని తెలిసింది. ఆ భూమికి సంబంధించిన విషయాలను శేరి సతీష్‌రెడ్డి చూస్తున్నాడని మల్లికార్జున్ ద్వారా తెలుసుకుని అత నితో కలిసి వెళ్లి సతీష్‌రెడ్డిని కలిశాడు. ఆ భూమి తన అక్క జయశ్రీ, బావ బ్రహ్మా నందరెడ్డి వాళ్లదని చెప్పిన సతీష్‌రెడ్డి 2 ఎకరాలను రూ.3.40కోట్లకు కొనుగోలు చేస్తే మిగిలిన భూమిని డెవలప్‌మెంట్‌కు ఇచ్చేట్టుగా ఒప్పందం కుదుర్చుకు న్నారు. దీంతో మురళీమోహన్ పలు దఫాలుగా సతీష్‌రెడ్డికి రూ.2.7 కోట్లు చెల్లిం చాడు. వీటితో పాటు జయశ్రీ పేరుమీద రూ.కోటికి చెక్కు ఇచ్చాడు.

చెక్ బౌన్స్ అయిందంటూ..

కొన్ని రోజుల తర్వాత ఆ చెక్ బౌన్స్ అయిందని కేసు పెట్టిన సతీష్‌రెడ్డి మురళీమోహన్ దగ్గర రూ.కోటి వసూలు చేశాడు. అదే సంవత్సరం అక్టోబర్ 29న రూ.కోటి రూపాయాలు తీసుకుని మురళీమోహన్‌కు డెవలప్‌మెంట్ అగ్రి మెంట్ చేశాడు. ఆ తర్వాత జయశ్రీని సంప్రదించగా మరో రూ.కోటి ఇస్తేనే రిజి స్ట్రేషన్ చేస్తామని చెప్పారు. దీంతో వారు అడిగిన డబ్బు చెల్లించి భూమిని రిజి స్ట్రేషన్ చేయించుకున్నాడు. అయితే తనను సతీష్‌రెడ్డి, జయశ్రీ, బ్రహ్మానందరెడ్డి మోసం చేశారని శనివారం కేపీహెచ్‌బీ పోలీసులకు మురళీమోహన్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో కేసులో..

తనను అసభ్య పదజాలంతో దూషించాడని కాంగ్రెస్ యువనాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌రెడ్డిపై కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో కేసు నమో దైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేపీహెచ్‌బీ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. సతీష్‌రెడ్డి, అతని అనుచరుడు బచ్చుపల్లి తనను అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ యువ నాయకుడు శివచౌ దరి ఈ నెల 3న కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కోర్టు అనుమతి తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొత్తగూడలో చెత్త సమస్యలు

- రోడ్లపై పేరుకుపోతున్న చెత్త
- ఇళ్ల మధ్యలోనే నిర్మాణ వ్యర్థాల డంపింగ్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు


సఫారీనగర్ రోడ్డులో డంప్ చేసిన భవన నిర్మాణ వ్యర్థాలు

గచ్చిబౌలి, మే 18(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ పాత గ్రామం అపరి శుభ్రతకు నిలయంగా మారింది. చెత్తాచెదారంతో ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు చెబుతు న్నారు. రోడ్లను శుభ్రం చేయక చాలా రోజులైందని, పారిశుధ్య కార్మికులు రావడం లేదంటున్నారు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడంతో పాటు ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలోనే పరి స్థితి ఇలా ఉంటే రాబోయే వర్షాకాలంలో పరిస్థితి ఇంకెలా ఉంటుందోనని భయపడుతున్నారు. అంటు వ్యాధులు వ్యాప్తిచెందే ఆస్కారం ఉందని ఉందని చెబుతున్నారు. కొత్తగూడ పాత గ్రామంలోని అంత ర్గత వీధులన్నీ చెత్తతో నిండి ఉన్నాయి. బస్తీ దవా ఖానా చుట్టూ చెత్తాచెదారం, బురద నిండి ఉంది. ఈ రోడ్డుపై నడవాలంటేనే ప్రజలు జంకుతున్నారని స్థానికులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ శానిటేషన్, ఎంటమాలజీ అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సమస్యను పరిష్కరించా లని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై వ్యర్థాల డంపింగ్..

కొత్తగూడ గ్రామం నుంచి సఫారీనగర్ వెళ్లేదా రిలో రోడ్డు పక్కన భవన నిర్మాణ వ్యర్థాలను డంప్ చేస్తున్నారు. వ్యర్థాలు డంప్ చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపో తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందిం చడం లేదని చెబుతున్నారు. రోడ్డు పక్కనే వ్యర్థాలను డంప్ చేయడం వల్ల దుమ్ము వస్తుందని, దీంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితులు ఉన్నాయని పరిస ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థా లపై జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేకంగా ఓ శాఖను ఏర్పాటు చేసి సిబ్బందిని సైతం నియమిం చిందని, అయితే సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు మాత్రం లేవని స్థానికులు అంటున్నారు. గుట్టలుగా పేరుకుపోయిన డెబ్రీస్‌ను వెంటనే తొల గించాలని, ఇష్టానుసారం ఆరుబయట డెబ్రీస్‌ను పారబోస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు.

అసౌకర్యంగా ఉంటుంది

కొత్తగూడ నుంచి సఫారీనగర్ వెళ్లే రోడ్డు డెబ్రీస్ డంపింగ్ యార్డును తలపిస్తుంది. స్థాని కంగా ఉండే కొందరు తమ పాత ఇళ్లను కూల్చి వేసి వ్యర్థాలను ఇక్కడ పారబోస్తున్నారు. దీంతో దుమ్ము వస్తుండటంతో తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

- డి.సురేష్, కొత్తగూడ

వ్యర్థాల డంపింగ్‌పై ఫిర్యాదులు రాలేదు

సఫారీనగర్ రోడ్డులో భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్ విషయం మా దృష్టికి రాలేదు. త్వర లోనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలను అతిక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించేవా రిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంహెచ్ఓ, శేరిలింగంపల్లి సర్కిల్


బస్తీ దవాఖానా పక్కన పోరుకుపోయిన చెత్త


సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జాన్‌వెస్లీ తదితరులు


సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కమ్యూనిస్టు యోధుడికి నివాళి

రాయదుర్గం, మే 19(ఆంధ్రజ్యోతి): కుల వివక్షతకు వ్యతిరేకంగా తన ఇంటి నుంచే పోరాటాన్ని ప్రారంభించిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గచ్చిబౌలిలోని సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. చదువుకుంటున్న రోజుల్లోనే సుందరయ్య పేదల పక్షాన పోరాటం చేస్తూ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులైనట్లు తెలిపారు. సుంద రయ్య మొదటుగా తన ఇంట్లో పనిచేస్తున్న పాలేరుల విషయంలో తల్లిదండ్రులు వ్యవహ రిస్తున్న తీరుపై పోరాటం సాగించారన్నారు. పేదలందరికీ మెరుగైన వైద్యం అందించాలని తన వాటాకు వచ్చిన భూమిని అమ్మి ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.

శంషిగూడలో..

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సంద ర్భంగా సోమవారం సీపీఎం కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శంషిగూడ ఇంద్ర హిల్స్‌లో సభ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మండల కార్యదర్శి శంకర్, మండల నాయకులు శివప్రసాద్, కృష్ణనాయక్ హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందరయ్య చిన్ననాటి నుంచే కులాలు, మతాలకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాటం చేశారని కొనియా డారు. చందర్‌నాయక్, ప్రకాష్‌రాజు, రామ కృష్ణ, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు, విద్యా సంస్థల నిర్వాహకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్ కార్యాలయంలో సురక్షా కవచ్ పేరుతో సైబ రాబాద్ సీపీ అవినాష్ మహంతి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో టీజీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీ, ఎస్‌సీఎస్‌సీ జనరల్ సెక్రెటరీ రమేష్ కాజా, జాయింట్ సెక్రెటరీ వినీత్ దాట్ల, సీఈఓ నవేద్ ఖాన్‌లు పాల్గొన్నారు. ఈ సదర్భంగా విద్యా సంస్థల్లో విద్యార్థులకు శారీరక, సైబర్, సైకలాజికల్, రోడ్డు భద్రతలపై ఉన్నతాధికా రులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో డ్రగ్స్ కల్చర్ పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని అరికట్టేలా అధికారులు విద్యా సంస్థల నిర్వాహకులకు పలు సూచ నలు చేశారు.

విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలి


విద్యార్థులు, ఉపాధ్యాయులతో సైయంట్ చైర్మన్ బీవీ మోహన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశిం చుకొని అందుకు అనుగుణంగా కష్టపడాలని సైయంట్ ఫౌండర్ చైర్మన్ బీవీ మోహన్‌రెడ్డి సూచించారు. హైటెక్‌సిటీలోని సైయంట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి, ప్రశం సాపత్రాలు అందించారు. దేశవ్యాప్తంగా 33 ప్రభుత్వ పాఠశాలలకు సైయంట్ ఆర్థిక సాయం అందించిందని, తెలంగాణలో 22 ప్రభుత్వ పాఠశాలలకు సహకారమందించా మని తెలిపారు.


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పోస్టాఫీస్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలి

చందానగర్, మే 19(ఆంధ్రజ్యోతి): చందానగర్ జీహెచ్ఎంసీ కార్యాలయ ఆవరణలో ఉన్న పోస్టాఫీస్‌ను మొదటి అంతస్తు నుంచి కిందికి మార్చాలని కోరుతూ టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి చందానగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు రాంరెడ్డితో కలిసి డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారి బి.అరుముగంకి వినతి పత్రం అందజేశారు. పోస్టాఫీస్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరగా, కార్యాలయాన్ని గ్రౌండ్‌ఫ్లోర్‌కు మార్చాలని సూచిస్తూ లేఖ రాశా రు. ఈ మేరకు లేఖను బీజేపీ నాయకులు పోస్టల్ అధికారికి అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.


హోంగార్డు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న అధికారులు

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): మరణించిన హోంగార్డు కుటుంబానికి సైబరాబాద్ పోలీసులు ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజారావు భూపాల్ హోంగార్డు కుటుంబానికి రూ.6.28 లక్షల చెక్కును అందించారు. శ్రీకాకుళంకు చెందిన హోంగార్డు ఎస్.సింహాచలం(43) 2007 నుంచి పోలీసు శాఖలో సేవలందిస్తున్నాడు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 7వ తేదీన విధుల్లో ఉన్నప్పుడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ట్రాఫిక్, శాంతి భద్రతల విభాగంతో పాటు ఇతర విభాగాలకు చెందిన సైబరాబాద్ పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా అతని భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధ తల్లిదం డ్రులకు ఆర్థిక సాయాన్ని జమ చేశారు. ఈ మొత్తాన్ని హోంగార్డు కుటుంబ సభ్యులకు మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ గుణశేఖర్, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ సమక్షంలో చెక్కును సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ భూపాల్ అందజేశారు.


కోనేరులో స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న పూజారులు

ముగిసిన బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్, మే 19(ఆంధ్రజ్యోతి): భూసమేత వెంకటేశ్వరస్వామి దేవ స్థానం భవ్యాస్ తులసీవనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగి శాయి. చివరిరోజు సోమవారం బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి ఆగమ పండి తుల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, తోమాల సేవ, చూర్ణోత్సవం, వసంతోత్సవం, స్నపన తిరుమంజనం, చక్రస్నానం, సాయంత్రం అశ్వవాహనం, ధ్వజారోహణ, పూర్ణాహుతి కార్యక్రమాలతో వేడుకలు ముగిశాయి.


కల్యాణ మహోత్సవం జరిపిస్తున్న అర్చకులు

ఘనంగా శ్రీనివాసుడి కల్యాణోత్సవం

ఖేల్‌కాలనీ, మే 19(ఆంధ్రజ్యోతి): వైశాఖమాసం, తిరునక్షత్రం సందర్భంగా సోమవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి జన్మనక్షత్రం సంద ర్భంగా దేవాలయ గర్భాలయంలో సంప్రోక్షణ, స్వామివారి మూల విగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, పుష్పార్చన, సహస్రనామార్చనలు వైభవంగా నిర్వహించారు. స్వామివారి మహామండపంలో సుగంధపుష్పాలతో అలంకరిం చిన పీఠంపై ఉత్సవ మూర్తులను అలంకరించి కల్యాణం జరిపించారు.

నేటి నుంచి హనుమాన్ జయంతి వేడుకలు

ఖేల్‌కాలనీ, మే 19(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి పర్వదినం సంద ర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో నేటి నుంచి మూడురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. త్రయాహ్నిక దీక్షతో వైభవంగా నిర్వహి స్తున్న జయంతోత్సవాలు నేడు జరిగే అంకురార్పణతో ప్రారంభమవుతాయి. ఆంజ నేయస్వామికి ప్రీతిప్రదమైన మంగళవారం సందర్భంగా నిత్యపూజలతో పాటు విశేష పూజలు జరగనున్నాయి. ఉదయం స్వామి వారి మూలవిగ్రహానికి విశేష అభిషేకం, సాయంత్రం మృత్సంగ్రహణం, దీక్షధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతి ష్ఠాపన, వాస్తుపూజ, వాస్తుహోమం తదితర విశేషపూజలు జరుగుతాయి. బుధ వారం నిత్యహోమం, ఆంజనేయస్వామికి మూల మంత్రహోమం, మన్యూసూక్త హోమం, తమలపాకులతో అర్చన, సాయంత్రం పూలింగి సేవ, సీతారామకల్యాణ మహోత్సవం, విశేష హోమాలు ఉంటాయి. గురువారం హనుమత్ జయంతి సందర్భంగా స్వామివారికి విశేష ఫలపంచామృతాభిషేకం, అష్టోత్తర కలశాభి షేకం, సుందరకాండ హోమం, ఒంటె వాహనంపై స్వామివారి ద్వాదశ ప్రదక్షిణ లతో ఉత్సవాలు ముగుస్తాయి.



చిన్నారులను ఆకట్టుకుంటున్న బొమ్మలు

ఇనార్బిట్ మాల్‌లో 'డోరేమాన్ మీట్ అండ్ గ్రీట్'

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో డోరేమాన్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం రెండు రోజుల పాటు ఉత్సా హంగా జరిగింది. ఈ మీట్ అండ్ గ్రీట్‌లో భాగంగా చిన్నారులు తమకిష్టమైన క్యారెక్టర్లు డోరేమాన్, నోబితాను కలుసుకున్నారు. దీంతో పాటు చిన్నారుల కోసం ప్రత్యేకంగా డోనట్ డెకర్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు.



కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఆలయాల అభివృద్ధితోనే ప్రశాంతత: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): ఆలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే ప్రశాంతత దొరుకుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెలగడ్డ చెరువు సమీపంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని, ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు వీరబ్రహ్మేంద్రస్వామి అన్నారు. అలాగే ఆలయంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి, మేడ్చల్ బీజేపీ అర్బన్ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి వేర్వేరుగా తమ కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరందరికీ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అధికారులకు సమస్యలు చెప్పుకుంటున్న కాలనీ వాసులు

మురుగునీటి పైపులైన్‌లు వేయండి

పేట్‌బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని హెచ్‌ఏఎల్ కాలనీలోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజలు నాలుగు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఉషోదయ, సుచిత్రా, చింతల్ సూరారం డివిజన్‌లలోని కాలనీల్లో నూతనంగా మురుగునీటి పైపులైన్‌లు వేయాలని స్థానికులు వినతిపత్రాన్ని జీఎం అశోక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై అధికారులతో చర్చిస్తున్న డీసీ మల్లారెడ్డి

గాజులరామారంలో 22 దరఖాస్తులు

కుత్బుల్లాపూర్, మే 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 1, ఇంజినీరింగ్ విభాగానికి 7 మొత్తం 8 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 7, విద్యుత్ విభాగానికి 3, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4 మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

రహదారుల ఆక్రమణ తొలగించాలి

గాజులరామారం, మే 19 (ఆంధ్రజ్యోతి) : అంతర్గత ప్రధాన రహదారులను వ్యాపారులు ఆక్రమించుకొని, కార్యకలాపాలు సాగిస్తున్నారని దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. మహాదేవపురం కాలనీ, గాజులరామారం నుంచి కూకట్‌పల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో 100 ఫీట్ల రోడ్డును 40 ఫీట్లు చేశారని తెలిపారు. ఈ రోడ్డును విస్తరించక పోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని, దీంతో ఉదయం, సాయంత్రం, మధ్యాహ్నం వేళల్లో ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, రంగారావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, జాయింట్ సెక్రటరీ రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.



పతకాలతో స్విమ్మర్లు వర్షిత్, జీవిక

స్విమ్మింగ్‌లో వర్షిత్, జీవికకు చెరో ఐదు స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ జిల్లా సీనియర్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్విమ్మర్లు డి.వర్షిత్, జీవిక చెరో ఐదు పసిడి పతకాలు కొల్లగొట్టారు. రెండ్రోజులు పాటు బౌరంపేటలోని జియాన్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఈ పోటీలు సోమవారం ముగిశాయి. వర్షిత్ 200 మీటర్ల ఫ్రీస్టయిల్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లయ్, మెడ్లేలో స్వర్ణాలు, 400 మీ., మెడ్లేలో పసిడి పతకాలు నెగ్గాడు. జీవిక 400, 800 మీ., ఫ్రీస్టయిల్‌లో స్వర్ణాలు, 50, 200 మీ., బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణాలు, 50 మీ., బటర్‌ఫ్లయ్‌లో పసిడి పతకాలు సొంతం చేసుకుంది. వీరిద్దరని కోచ్ జాన్ సిద్ధిఖీ అభినందించారు.

ఫిట్‌నెస్ ఉంటేనే రోడ్డెక్కాలి

- జూన్ 1 లోపే పాఠశాలలు, కళాశాలల బస్సుల సామర్థ్యం పరీక్షలు చేయించాలి
- తనిఖీల్లో పట్టుబడితే ఇబ్బందులేనని హెచ్చరిస్తున్న అధికారులు



ఫిట్‌నెస్ కోసం వచ్చిన బస్సును పరిశీలిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

పేట్‌బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సుల సామర్థ్యం పరీక్షలు పేట్ బషీరాబాద్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో చేపట్టడం జరుగుతోంది. ఈ బస్సులు నిత్యం విద్యార్థులను పాఠశాలలకు తీసుకు వెళ్లి వారి ఇళ్ల వద్ద దిగబెడుతాయి. పాఠశాలలు, కళాశాలలకు తీసుకు వెళ్లే బస్సులు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పని సరిగా వాటికి ఫిట్‌నెస్ ఉండాలి. ఇప్పటికే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సాధారణంగా నిర్వాహకులు ఎలాంటి లోపాలు లేని బస్సులను రోడ్లపై నడిపించాలి. లోపాలు లేకుండా చూసుకోవలసిన బాధ్యత బస్సు యజమానులదే. ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి, రవాణా శాఖాధికారులు చర్యలు చేపడతారు. అలాంటి బస్సులను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూన్ 1లోపు ఫిట్ నెస్ చేయించుకోవలసి ఉంది. ఇప్పటి వరకు సగం బస్సులు ఫిట్‌నెస్ అయినట్లు తెలుస్తోంది. మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో 5,987 బస్సులు ఉండగా, 15 ఏళ్లకు పైబడివాటి సామర్థ్య పరీక్షలు చేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో 10 శాతం బస్సులు స్క్రాప్ కిందికి వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫిట్‌నెస్ చేయించుకోకుండా బస్సులు రోడ్డు ఎక్కితే తనిఖీల్లో పట్టుబడి ఇబ్బందులు ఎదుర్కొంటారని అధికారులు హెచ్చరిస్తున్నారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

విద్యా సంస్థలు వాహనాల నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ఈ విషయాలపై ప్రతీ విద్యా సంస్థ యాజమాన్యానికి అవగాహన కల్పించాం. సామర్థ్య పరీక్ష ధ్రువపత్రం లేకుండా వాహనాలు రోడ్డెక్కితే వాటిని సీజ్ చేసి, కేసు నమోదు చేస్తాం. విద్యా సంస్థలు పునఃప్రారంభం కాగానే తనిఖీలు చేపడుతాం. ఈ తనిఖీల్లో పన్నులు చెల్లించక పట్టుపడితే వంద శాతంతో అపరాధ రుసుం విధిస్తాం. **- మేడ్చల్ జిల్లా డీటీఓ రఘునందన్ గౌడ్**

ఇవి తప్పక పాటించాల్సిందే..

- ప్రతీ బస్సుకు ఎమర్జన్సీ డోర్ ఉండడంతో పాటు దానిపై పెద్ద అక్షరాలతో రాసి ఉంచాలి.
- డ్రైవర్‌కు ఐదేళ్ల అనుభవం, భారీ వాహనాలను నడిపిన అనుభవం తప్పని సరి
- బస్సులో అగ్ని ప్రమాదాల నివారణ పరికరం (ఫైర్ సిలెండర్) ఉండాలి. ప్రథమ చికిత్స పెట్టే తప్పని సరి
- ప్రతీ పాఠశాల బస్సుకు అద్దాలతో పాటు ఇనుప గ్రిల్స్ ఉండాలి.
- వాహనం బయట వైపు సంస్థ చిరునామాతో పాటు ఫోన్ నెంబరు ఉండాలి
- బస్సులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారనే పట్టిక ఉంచాలి. విద్యార్థులు బస్సు దిగినప్పుడు, ఎక్కినప్పుడు అటెండర్ ఉండాలి.

లావణి పట్టా భూమిని భూభారతిలో చేర్చండి

ప్రజావాణిలో రైతుల వినతి



డీఆర్ఓకు రైతులతో కలిసి వినతి పత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

దుండిగల్, మే 19 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట సర్వే నెంబరు 166లో లావణి పట్టా భూమిని భూభారతి ఆన్‌లైన్‌లో చేర్చి ఆ రైతులకు పాస్ బుక్‌లు ఇవ్వాలని సోమవారం ప్రజావాణిలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆకుల సతీష్‌తో పాటు పలువురు రైతులు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, 'మా నిధులు, మా నీళ్లు, మా భూములు మాకే అనుకున్నాం.. కానీ పోరాడి సాధించుకున్న తెలంగాణాలో 2014 వరకు మా గ్రామంలోని సర్వే నెంబరు 166లోని లావణి పట్టా భూమిపై హక్కులుగా ఉన్న మమ్మల్ని 2015 నుంచి తొలగించడం బాధాకరంగా ఉంది' అని వారు వాపోయారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయంలో పదేళ్లుగా చెప్పులరిగేలా నాయకుల చుట్టూ తిరిగాం. తమ పేర్లను ధరణిలో చేర్చి లావణి పట్టా భూమి పాస్ బుక్‌లు వస్తే, రైతు బంధు, రైతు రుణాలు. కనీసం చనిపోయిన తర్వాత రైతు బీమాయైనా వస్తుందనుకున్నాం. ఈ విషయంలో ఎన్నో ఆశలతో నాయకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని రెవెన్యూ అధికారి వద్ద రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో విచారణ జరిపి రైతులకు న్యాయంచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ ఆర్డీఓకి ఉత్తర్వులు ఇస్తామని చెప్పడంతో రైతుల్లో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అరుణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రాము, శ్రీపాల్‌రెడ్డి, రైతులు తలారి రాము, జీతయ్య, బలరామ్, కొమ్ము వీరయ్య, సిహెచ్ జీతయ్య, దుర్గేష్, మహిళా రైతులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి: సీఐటీయూ



కార్మికులతో కలిసి కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రం అందిస్తున్న సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్

నిజాంపేట్, మే 19 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల వివక్షతను విడనాడి వారికి ఇవ్వాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్మికుల ఉద్యోగుల వేతనాలు చెల్లించాలంటూ మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీని సోమవారం కలిసి వారు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, పారిశుధ్య కాంట్రాక్టర్ కార్మికులందరూ ఎక్కువ శాతం దళితులేనని, పేదల వేతనాలను పెండింగ్‌లో పెట్టడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ అధికారులు దళిత ఉద్యోగుల వేతనాలను ఇచ్చే విషయంలో పెండింగ్ పెట్టడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద ఎందుకు రాదని ప్రశ్నించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, వేతనాల విషయంలో తాము ప్రయత్నాలు చేస్తున్నామని, రాష్ట్ర ఫైనాన్స్ వద్ద పెండింగ్ ఉందని, ప్రభుత్వం ఎంత త్వరగా క్లియర్ చేస్తే అంత త్వరగా వస్తుందని తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కార్మిక యూనియన్ నాయకుడు సత్యనారాయణ, రాములు, లింగమ్మ, అలివేలు, లక్ష్మి, సుగుణమ్మ ఉన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ : కూన



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, మే 19 (ఆంధ్రజ్యోతి): అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో అర్హులకు చెక్కులను పంపిణీచేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్‌కు రూ. 44 వేలు, ఎండి. ముజీబ్‌కు రూ. 38,500, రైకశేఖర్‌గౌడ్‌కు రూ. 60వేల చెక్కులను అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. ఆయన నాయకత్వంలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యసదుపాయాలు, సేవలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, మహిళాసంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి

మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో సేవాలాల్ సభ్యుల వినతి

నిజాంపేట్, మే 19 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, పంచాయతీ శాఖలో స్థానిక పరమైన ఉద్యోగాలు ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులకు సేవాలాల్ సేవా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సేవాలాల్ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఆదేశాల మేరకు సేవాలాల్ ప్రధాన కార్యదర్శి రామచ్రందనాయక్ ఆధ్వర్యంలో తెలంగాణాలో 33 కార్యాలయాల్లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర నాయక్ మాట్లాడుతూ, పంచాయతీల సమగ్ర అభివృద్ధి, ప్రమాణాలు మెరుగు పర్చడానికి, తండాలో అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఏడాదికి కోటి రూపాయలను ప్రతీ తండాకు కేటాయించాలని, అదేవిధంగా రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12 వేలు చొప్పున ఏడాదికి రెండు దఫాలుగా పంట సమయంలో ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని, సబ్సిడీపై ఎరువులను సరఫరా చేసి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సేవాలాల్ జిల్లా యువసేన అధ్యక్షుడు రామ్‌నాయక్, సలహాదారుడు కొర్రా రాములు నాయక్, నాగరాజునాయక్, శ్రీనివాస్ నాయ క్ గోపి నాయక్. సుధాకర్‌నాయక్ , తరసింగ్ నాయక్, రమేష్‌నాయక్, నున్నా నాయక్, కిషోర్‌నాయక్, మేడ్చల్ సేవాలాల్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్

వాహనదారులకు తప్పని తిప్పలు

పేట్‌బషీరాబాద్, మే 19(ఆంధ్రజ్యోతి): రహదారిపై అక్రమ పార్కింగ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయం ముందు సర్వీస్‌రోడ్డుకు ఇరుపక్కల వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఈ దారి నుంచి ప్రయాణం సాగించే వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి పక్కనే వ్యాపారం నిర్వహించే వారివద్దకు వచ్చే వాహనాలు దీనికితోడు.. ఈ దారిలో ఇరువైపులా పార్కింగ్ చేయడంతో సమస్య జఠిలంగా మారుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమపార్కింగ్‌ను తొలగించాలని కోరుతున్నారు.



సర్వీస్‌రోడ్డులో అక్రమ పార్కింగ్‌తో వాహనదారులు అవస్థలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మృతుడు రామ్మోహన్‌రావు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలోని ఫ్లైజంట్ వాలీ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న పొన్నూరి వెంకట రామ్మోహన్‌రావు (55) వ్యాపారం చేస్తుంటాడు. రోజూ మాదిరిగానే ఉదయం 9 గంటలకు వాచ్‌మన్ జయసూర్య డోర్‌కొట్టిన సమయంలో లోపలి నుంచి దుర్వాసన రావడంతో అపార్టుమెంట్ వాసులకు తెలియజేశారు. వారు లోపలికి వెళ్లి చూడగా రామ్మోహన్‌రావు కింద పడిపోయి ఉన్నాడు. అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెంది ఉన్నాడు. ఈ మేరకు మృతుడి బావమరిది రమేష్ పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కొలను హన్మంత్‌రెడ్డిని కలిసిన పలు కాలనీల వాసులు

పేద మైనార్టీలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

నిజాంపేట్, మే 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు చాలా ఖాళీగా ఉన్నాయని, ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి, ఇండ్లు లేని అర్హులైన మైనార్టీలను గుర్తించి వారికి ఇళ్లు కేటాయించేలా చూడాలని రోడామేస్త్రీ నగర్, కైసర్ నగర్ ప్రాంతాలకు చెందిన వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్‌రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ఈ విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేవా అధ్యక్షుడు అవిజే జేమ్స్ శ్రావణ్ కుమార్ సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు సుల్తామిర్జా, కైయూమ్, రాకేష్, అజీజ్, ముస్తాఫా, షాహిన్‌బేగం పాల్గొన్నారు.



దంపనబోయిన శ్రీనివాస్‌తో సంఘం సభ్యులు

ఘనంగా దంపనబోయిన శ్రీనివాస్ జన్మదినోత్సవం

దుండిగల్, మే 19 (ఆంధ్రజ్యోతి): వైఎఫ్‌సీఏ జంట నగరాల బలిజ సంఘం, అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గాజులరామారం డివిజన్‌లోని మల్లారెడ్డినగర్‌లోని ఆయన నివాసంలో స్నేహితులు, అభిమానులు, సంఘం సభ్యుల మధ్య ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు, అభిమానులు, సంఘం సభ్యులు తరలి వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా వైఎఫ్‌సీఏ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు ప్రతీ విషయంలో సహకరించడంతోనే అనేక సేవలు అందిస్తూ, అనతి కాలంలోనే విజయాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎఫ్‌సీఏ, టీఎస్‌డబ్ల్యూఏ బాడీ సభ్యులు, మల్లారెడ్డినగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



డ్రైవర్ అనుశరికి చెక్కును అందజేస్తున్న కార్మిక నాయకుడు రవి

కార్మికులకు అన్యాయం జరిగితే పోరాడతాం

బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

షాపూర్‌నగర్, మే 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న డ్రైవర్ శాలరీని యాజమాన్యంతో చర్చించి న్యాయం జరిగేలా చూసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవికి డ్రైవర్, అతని బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో రవి మాట్లాడుతూ, పటాన్ చెరువు నియోజకవర్గంలోని క్రిస్టల్ ప్లాంట్ కంపెనీలో అనుశరి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, అనివార్య కారణాలవల్ల ఓనర్ హరిలాల్ డ్రైవర్ అనుశరిని డ్యూటీలోనుంచి తీసివేశాడన్నారు. డ్రైవర్‌కు ఫిబ్రవరి నెల జీతం ఇవ్వకుండా ఓనర్ హరిలాల్ ఇబ్బంది పెట్టడం, దూషించడం చేయడంతో ఫ్రెండ్స్ ద్వారా తనవద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించాడని తెలిపాడు. దీంతో ఆయన పరిశ్రమ యాజమాన్యంతో పలుదఫాలుగా చర్చలు జరిపి డ్రైవర్‌కు రావలసిన శాలరీని ఇప్పించి న్యాయం జరిగేలా చేసినట్లు తెలిపాడు. రాదనుకున్న శాలరీ ఇప్పించిన కార్మికనాయకుడు రవికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.